తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

సోమవారం 1 ఆగస్టు 2022 | 8 పేజీలు




## ఎల్లమ్మ తల్లికి భోనం



శ్రావణమాసం సందర్భంగా ఆదివారం భువనగిరి శివారులో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కుటుంబ సభ్యులతో,ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అమ్మ వారిని దర్శించుకుని అమ్మ వారికి భోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరిరువురికి ఆలయ కమిటి చైర్మన్ తోటకూరి వెంకటేశ్ యాదవ్ స్వాగతం తెలిపి ఘనంగా సన్మానించారు.

# సామాజిక మాధ్యమాల్లో కౌన్సిలర్,మాజీ కౌన్సిలర్ల రచ్చ

**నల్లగొండ టౌన్, జూలై 31 ప్రభాతవార్త**

సామాజిక మాధ్యమాల వేదికగా కౌన్సిలర్లు బాహాబాహికి దిగుతున్న సంఘటనలు పట్టణంలో చోటుచేసుకుంటున్నాయి. ఈనెల 29న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి పలువురు అధికారపార్టీకి చెందిన కౌన్సిలర్లు గైర్హాజర్ అయి సాగర్‌లో సమావేశం నిర్వహించుకున్న విషయం విదితమే. దీంతో ఇదే విషయమై పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్,ప్రస్తుత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గున్‌రెడ్డి రాధికాయుగేందర్‌రెడ్డిల మధ్య సోషల్‌వార్ రచ్చకెక్కింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని మర్రిగూడ లో 2006.2014 రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా గెలిచి మొదటి నుంచి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి నమ్మినబంటుగా ఉంటూ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చెప్పిన విధంగా సిట్టింగ్ కౌన్సిలర్ సీటును వదిలిపెట్టి వెంకట్‌రెడ్డికి సీటు కేటాయిస్తే ఇప్పుడు ఇలా చేస్తావా అని యుగంధర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుత కౌన్సిలర్ వెంకట్ రెడ్డి నువ్వు కౌన్సిలర్ అయిన తర్వాత మర్రిగూడ ప్రాంతం ఏమాత్రం అభివృద్ధి చేయకుండా ఏఒక్క కార్యకర్త బాగోగులు కూడా చూడకుండా నీస్వలాభం కోసమే పని చేస్తూ నేడు సాగర్ క్యాంపుకు తరలి వెళ్ళావని తీవ్రపదజాలంతో దూషించారు. ఊటుకూరి వెంకట్ రెడ్డి గతంలో సిపిఎం పార్టీలో ఉండి ఆ పార్టీని బెదిరించి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి అక్కడ బెదిరింపులకు పాల్పడి నేడు టిఆర్ఎస్ పార్టీలో కూడా ఇదే విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని నీకు దమ్ము ధైర్యం ఉంటే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలని సవాల్ విసిరారు. నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిలు పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే 13వ వార్డు కౌన్సిలర్ ఇలా బెదిరింపులకు పాల్పడితే పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నించే చేస్తున్నాడని సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారు. ఈనెల 29వ తేదీన నల్గొండ పట్టణా అధికార టీఆర్ఎస్‌పార్టీ చెందిన 18మంది సభ్యులు సాగర్ క్యాంపు కు తరలి వెళ్లారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో నల్లగొండ పట్టణంలోని వార్డులకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసినందుకు నిరసనగా ఈనెల 30న నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి 18 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. ఈ విషయం మర్చిపోకముందే సోషల్ మీడియాలో అధికార పార్టీ కౌన్సిలర్ పైన సోషల్ మీడియాలో మాజీ కౌన్సిలర్ ఆరోపణలు చేయడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

# రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ఎమ్మెల్యే కేసిఆర్‌పై తప్పుడు ప్రచారం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎంపిపి తాడూరి తదితరులు..

**చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త**

రాజకీయ పబ్బం గడుపుకోవడానికే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఢిల్లీలో అమీత్‌షాను కలిసిన ఎమెల్యే రాజగోపాల్‌రెడ్డి తను రాజీరామా చేస్తున్నట్లు చెపి నేడు సిఎం కేసిఆర్‌పై అబాండం మోపడం సరైంది కాదన్నారు. రాజగోపాల్‌రెడ్డి వ్యాపార, వ్యక్తగత విషయాలను రాజకీయం చేయడం కోసం నియోజవకర్గ ప్రజలపై భారం మోపే విధంగా వ్యవహారిస్తున్నాడన్నారు. ప్రతి పక్ష ఎమ్మెల్యే ఉన్నందునే మునగోడు అభివృద్ధి జరుగడం లేదని అనడం ఎమ్మెల్యేకు తగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కేసిఆర్ నాయకత్వంలో సమానంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి చేసిన తప్పులును కప్పి పుచ్చుకోవడం కోసమే అబద్దాలను ప్రచారం చేయడం సరికాదన్నారు. రాన్నున ఎన్నికల్లో మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, పిలలమర్రి శ్రీనివాస్, ఉప్పు కృష్ణ, బత్తుల రాజ్యలక్ష్మీ స్వామి, అంతటి విజయలక్ష్మీ, శ్రీహరి, సతీష్, రఘువ తదితరులున్నారు.

# 26వ రోజు కొనసాగుతున్న రాధమ్మ భూ పోరాట దీక్ష

**మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త**

తన భూమిని అక్రమంగా ఆక్రమించిన చిట్యాల స్తంభారెడ్డి, ఆయన కుమారులపై అధికారులు చర్యలు తీసుకుని తన 20 కుంటల భూమిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శివన్నగూడకు చెందిన గోల్కొండ రాధమ్మ చేపట్టిన భూ పోరాట దీక్ష ఆదివారం 26వ రోజు కొనసాగింది. రాధమ్మ దీక్షకు సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆకుల వెంకట్రామ్, టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న, రిపబ్లికన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు నక్క యాదేశ్వర్, పగడాల లింగయ్య, బూడిద సురేష్, కళ్లెం యాదిరెడ్డి, కాసర్ల అంజయ్య, గౌరారం యాదగిరి, పేరువాళ్ల శ్రీనాధ్ తదితరులు మద్దతు తెలిపారు.



# శిఖంతో ఆటకు చిక్కు

### స్థలాలను గుర్తించడంలో అధికారుల నిర్లక్ష్యం

### అందుబాటులో లేని ఆట స్థలాలు

**శాలిగౌరారం, జూలై 31 ప్రభాతవార్త**

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల పేరిట మైదానాలను ఏర్పాటు చేస్తుంది. దాదాపు 20 గుంటల నుండి ఎకరం విస్తీర్ణంలో క్రీడాకారుల కోసం వాలీబాల్, ఖోఖో, కబడ్డి కోర్టులు, వ్యాయామానికి సంబంధించిన పరికరాలను అమర్చుతున్నారు. మండలంలోని 24 గ్రామపంచాయితీలలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. మొదటి దశలో బైరవునిబండ, మనిమిద్దె గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల స్థలాలు కేటాయించగా జూన్ 2వ తేదీన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. మిగి లిన 22 గ్రామపంచాయితీలకు గాను ఆరు గ్రామపంచాయితీలకు ఎకరం స్థలం కేటాయి ంచగా, మంరొక ఆరు గ్రామపంచాయితీలకు 20 కుంటల స్థలాన్ని కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. మనిమిద్దె, బైరవునిబండతో పాటు గురజాల, చిత్తలూరు, తుడిమిడే, ఇటుకల పహాడ్, మాధారం, వల్లాల, అడ్లూరు, అంబరిపేట గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలాలను ఏర్పా టు చేశారు. కాగా మిగిలిన గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోవడంతో క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో జాప్యమేర్పడుతుంది. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలనే కలెక్టర్ ఒత్తి ళ్లతో రెవిన్యూ అధికారులు చెరువులు, వాగులకు చెందిన శిఖం స్థలాలను కేటాయించడం వివాదాస్పదంగా మారింది.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి: సీఐటీయు



పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. జులై 31:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదయ్య పిలుపునిచ్చారు. అదివారం హాలియాలో అగస్టు 3వ తేదీన నిర్వహించే ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం అమలు చేయాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. 44 కార్మిక చటాట్లను నాలుగు కోడ్లుగా కుదించడాన్ని రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అగస్టు 3వ తేదీన నిరవ్హించే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పొదిల వెంకన్న, అకారపు నరేష్, రవినాయక్, రవీందర్, వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11న కట్టంగూర్‌లో బోనాల పండుగ

కట్టంగూర్, జూలై 31 ప్రభాతవార్త

ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను ఆగస్టు 11వ తేదీన గురువారం నిర్వహించేందుకు నిర్ణయించినట్లు కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్ తెలిపారు. ఈమేరకు ఆదివారం స్థానిక కోటమైసమ్మ వద్ద ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాల గురించి సమావేశాన్ని నిర్వహించి ఈమేరకు తీర్మానించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కొంపెల్లి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల సూచనల మేరకు ఆగస్టు 11వ తేదీన నిర్వహంచడానికి తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు, వార్డుసభ్యులు, వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

డిండి, జూలై 31 ప్రభాతవార్త

డిండి మండలంలో ఆదివారం తెల్లవారుజామున హాజ్యాతండా వద్ద అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం పిడియస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధంకు అమ్ముడాన్ని తరలిస్తుండా అట్టి వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అప్పగింత



కట్టంగూర్, జూలై 31 ప్రభాతవార్త

శనివారం సాయంత్రం సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం గట్టుసింగరం గ్రామానికి చెందిన బొల్లేడల్ల పరుశురాం కట్టంగూరులో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ప్రస్తుతం మండల కేంద్రంలో రైతుల మేకలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీలుకు పాల్పడుతుండగా అనుమానం వచ్చి కొంత మంది యువత విచారణ చేస్తుండగా ఇట్టి సమాచారాన్ని సామాజిక కార్యకర్త గోపాల మిత్రుడు చెరుకు శ్రీనివాస్ సమాచారం ఇవ్వడంతో వెంటనే చేరుకుని వ్యక్తిని విచారించగా పరుశురాం మతిస్థిమితం లేనివిధంగా సమాధానం ఇస్తూ ఉండడంతో అతన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. దీంతో అతన్ని పోలీసులు విచారణ చేయగా పరుశురాముడు మతిస్థిమితంలేని వ్యక్తిగా తేలింది. దీంతో అతన్ని ఆ గ్రామ సర్పంచికు సమాచారం అందించి పోలీస్‌సిబ్బంది సమక్షంలో అతన్ని తండ్రికి అప్పగించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది వెంకన్న, గ్రామ యువత గుండు ఉపేందర్‌గౌడ్, శివమణి ఉన్నారు.

## జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి: ఇంద్రసేనారెడ్డి



ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. జులై 31:

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండ ప్రైవేటు సంస్థలు నిర్వహించే జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి అన్నారు. అదివారం హాలియాలో ఏకే పౌండేషన్ అధ్వర్యంలో చేపట్టిన జాబ్ మేళాను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 100 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో పౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి 300 మందికి పైగా నిరుద్యోగలు హాజరు కాగా 100 మందికి అమెజాన్ వేర్ హౌజ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్ కుమార్‌యాదవ్, అమెజాన్ ఫుల్‌ఫిట్‌మెంట్ సెంటర్ హెచ్‌అర్ సత్య, రిటైర్డ్ ఎంఈవో జవ్వాజి వెంకటేశ్వర్లు, పుట్టంగండి ప్రాజెక్టు డీఏవోఎస్ రవీందర్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణగౌడ్, డాక్టర్ రాఘవేంద్ర, నడ్డి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, మన్నెం శ్రీనివాస్, కుంటిగొర్ల సంపత్‌కుమార్, సందీప్‌కుమార్, యడవల్లి రాంబాబు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాద తీర్చలేక క్రిమి సంహారక మందు సేవించిన వ్యక్తి మృతి

వలిగొండ, జూలై 31 ప్రభాతవార్త

చేసిన అప్పులు తీర్చలేక క్రిమి సంహారక మందు సేవించిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పొద్దుటూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పెద్దబోయిన శేఖర్(45) శనివారం తన వ్యవసాయ పొలంలో గడ్డి మందు సేవించాడు. సమీప రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు మృతుని భార్య పెద్దబోయిన సునిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## బ్రహ్మణపల్లలో కంఠ మహేశ్వర స్వామి విగ్రహావిష్కరణ

బీబీనగర్, జూలై 31 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. అన ంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యా ణోత్సవంలో పాల్గొన్నారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

## రాయరావుపేటలో కన్నుల పండుగగా బోనాల వేడుకలు



బోనాల వేడుకలను నిర్వహిస్తున దృశ్యం..

బీబీనగర్, జూలై 31 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో ఆదివారం బోనాల మహోత్సవ వేడుకలను కున్నల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు బొర్ర సంతోష రమేష్, వార్డు సభ్యులు తది తరులున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

గుండాల, జులై 31 ప్రభాతవార్త :

మండలంలోని తుర్కలాషపురం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన వంగూరి రాజుకు సిఎం సహాయ నిధి చెక్కు రూ.38 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, ఉపసర్పంచ్ గణేష్, ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, నాయకులు ఓడపల్లి వెంకటన్న, వంగూరి మల్లయ్య, వంగూరి అనీల్, సాయికుమార్, మత్స్యగిరి, సురేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భోనాలు

భూదాన్‌పోచంపల్లి, జులై 31 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మదేవి భోనాల జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆద్యాత్మిక భావాలను పెంపొందించుకుని శాంతియుత వాతావరణంలో బోనాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్, కౌన్సిలర్ చక్రపాణి, ఎర్ర బిక్షపతి, కె.కుమార్, చంద్రయ్య, పెద్దల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, జులై 31 ప్రభాతవార్త :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఆదివారం 10 గంటల 10 నిమిషాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పురపాలక కేంద్రంలోని 13వ వార్డులో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చాలా కాలంగా ఇండ్లలో నిల్వ ఉన్న టబ్బులు, సిమెంట్ ట్యాంకులు, పాత టైర్లు, చెడిపోయిన కూలర్లు, పాత డ్రమ్ములు, నిల్వ ఉన్న వస్తువులను కాల్చివేయాలని, దోమలను నివారించాలని అన్నారు. సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాస్కర్‌రెడ్డి, కాలనీవాసులు చేరాల పెంటయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

మునగాల, జూలై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాతంగి పరశురాం-లావణ్యల వివాహ మహోత్సవానికి ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్‌గౌడ్, మండల కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గోవింద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, సంజీవరెడ్డి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

చిలుకూరు, జూలై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని శీత్లాతండా గ్రామానికి చెందిన ధీరావత్ సక్రు కుమార్తె వివాహ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హాజనై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసి భట్టు శివాజినాయక్, సర్పంచ్ మంగమ్మ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు బాలాజి, మోహన్‌రావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



కనగల్, జూలై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని ధర్వేశిపురంలోని బాలాజి ఫంక్షన్ హాల్ నందు నల్లగొండ జిల్లా పవర్ లూమ్ వీవర్స్ పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ నల్లగొండ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ ప్రమాణ సీ ్వకార మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా చెరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా గంజి రఘురాములు, ప్రధాన కార్యదర్శిగా రాపోలు చంద్రశేఖర్, కోశా ధికారిగా కైరంకొండ చంద్రశేఖర్, డైరెక్టర్లుగా చిక్కు శేఖర్, చెరుపల్లి జయప్రకాష్, పెండెం నరేందర్, పొట్టబత్తుల శంకరయ్య, ముశం చంద్రశేఖర్, రవ్వ సుదర్శన్, వనం చంద్రశేఖర్‌లు ప్రమాణ సీ ్వకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో త్వరలో పవర్ లూమ్ పార్కు ఏర్పాటు, పద్మశాలి సంఘ భవనం, జిల్లా కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇల్లు లేని, నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారి కోసం అ ంతస్తు భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జిల్లా పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**



ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు ఎండి.పాషా అద్యక్షతన స్థానిక ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను వారి వారి గమ్య స్థానాలకు చేరవేస్తూ, ప్రాణాలను పనంగా పెట్టి సేవలందిస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు, అసంఘటిత రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 03న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయకార్యదర్శి నానచర్ల రమేష్, జిల్లా నాయకులు బత్తిని బాలరాజు, గొడ్డెటి యాదిగిరి, బలరాం, శివ తదితరులు పాల్గొన్నారు.

# గురు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**

గుర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పగిడిపల్లి గ్రామ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతారం గ్రామానికి చెందిన వెంకటరాజు(44) నేషనల్ హైవే 163 రోడ్డును దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని తెలియని వాహనం డీకొని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

# హమాలీల సమస్యలను పరిష్కరించండి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**



ఆగస్టు 3న హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు పేర్కొన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటి సమావేశం కూరెళ్ల రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా పరిచేస్తున్న రైస్‌మిల్లు, బజార్ గోదాములు, సివిల్ సప్లై, కూరగాయల హమాలి తదితర రంగాల్లో హమాలి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి, ఇన్సురెన్స్, పెన్షన్ లాంటి సౌకర్యాలు కల్పించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడి చేస్తున్నాయని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలీ రేట్లు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, పాష, బాల్‌నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి భోనాలు సమర్పించిన తంగళ్లపల్లి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**



స్థానిక ఆర్బినగర్‌లో భోనాల సందర్భంగా ఆదివారం 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ఆద్వర్యంలో పెద్దమ్మతల్లికి ఘనంగా భోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రావణమాసం సందర్భంగా వార్డులో భోనాలు నిర్వహించగా ఈ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, గంగదేవి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత నిర్మూలనే మాధ్యేయం

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**

కుల వివక్షత నిర్మూలనే మ ద్యేయమని బిపిఎస్ వ్యవస్థాపక కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో బిపిఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మోత్కుపల్లి రఘు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కోట మహేందర్, కోఇంచార్జ్‌గా గుంటి నరేందర్‌ను నియమిస్తూ ఉత్తర్వురు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బిపిఎస్‌ను గ్రామ గ్రామన విస్తరించాలని సూచించారు. పోచంపల్లి ఇంచార్జ్‌గా సురేందర్, భువనగిరి ఇంచార్జ్ కోట సుధాకర్, చౌటుప్పల్ ఇంచార్జ్‌గా ఊదరి వెంకటేశం, పొట్ట వెంకటేష్, నారాయణపురం ఇంచార్జ్‌గా మేడి కరుణాకర్, ఆత్మకూర్ ఇంచార్జ్‌గా పల్లెపాటి చంద్రహాస్, తుర్కపల్లి ఇంచార్జ్‌గా మంద్ర చక్రపాని, బీబీనగర్ ఇంచార్జ్ బొల్లారం నర్సింహ యాదగిరిగుట్ట ఇంచార్జ్ వొంకు మహేందర్, రాజపేట ఇంచార్జ్‌గా కొండమడుగు క్రాంతికుమార్, ఆలేరు ఇంచార్జ్‌గా కోళ్ల వెంకటేశ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలు అవుతుందని పేర్కొన్నారు.

# చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**



బిసి కులాలను గుర్తించాలంటూ చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కలిపించాలని తదితర డిమాండ్‌లతో ఈ నెల 9,10న జరిగే పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూనూరు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బిసి బాలుర వసతిగృహంలో చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్‌లు కల్పించాలని ప్రయివేట్, కార్పోరేట్ సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, బిసిల సంక్షేమం కోసం కేంద్ర బడ్జెట్‌లో 50 వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు రావుల రాజు అధ్యక్షతన, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొమ్మ వెంకటేశ్వర్లు, నల్లమాస కుమార్‌గౌడ్, కొడారి వెంకటేశ్, ఎండి.ఖరీం, ప్రసాద్, సురేష్, నరేష్, రాజు, కిరణ్, లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయిమెంట్ జిఓలను సవరించాలి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**



73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల జిఓ లను సవరించి దారిమల్లించిన 1005 కోట్ల రూపాలయలను వెల్ఫేర్‌బోర్డులో జమ చేయాలని బిసిడబ్ల్యూయు జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ ఎటిరెడ్డి చంద్రారెడ్డి పేర్కొన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ ఆదివారం బిసిడబ్ల్యూయు ఆద్వర్యంలో స్థానిక సుందరయ్యభవన్‌లో గొర్రె సోములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఐదేళ్లకు ఒకసారి సవరించాల్సిన జీఓను 10 నుండి 12 సంవత్సరాలు ఇవుతున్నప్పటికీ ఏ ఒక్క జిఓను సవరించకుండా కార్మికుల శ్రమను ఎదేచ్చగా దోపిడి చేసేందుకు యాజమాన్యాలకు కావాల్సినంత అండగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఐదు షెడ్యూల్స్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రిలీజ్ చేసి కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలన్నారు. కేంద్రప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చటాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసిడ బ్ల్యూయు జిల్లా నాయకులు అరూర్ నర్సింహ, కల్వకుంట్ల శివకుమార్, బీరయ్య, జింకల కుమార్, పబ్బతి యాదగిరి, పుర్రు రాములు, రాసాల రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు గుర్తించి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం వైద్య అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ పేర్కొన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో ఆదివారం డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దయ్యాల మల్లేశ్ అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా గ్రామాల్లో దోమలు మురికి నీటి కుంటల్లో చేరి ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని దీనిపై ఆరోగ్య శాఖ స్పందించి ప్రజలకు వైద్య ఆరోగ్య సదస్సులు నిర్వహించాలన్నారు. అనేక గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత డ్రైనేజి వ్యవస్థను, వీడి లైట్ల సమస్యను, సిసి రోడ్ల సమస్యను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కోశాధికారి ఏదునూరి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు ఎండి.సలీం, మాజి డివైఎఫ్ఐ జిల్లా అద్యక్షులు అబ్దుల్లాపుర వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు దయ్యాల నర్సింహ, ఏదునూరి మల్లేశ్, గునుగుంట్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, బొల్లెపల్లి వెంకటస్వామి, శ్రీకాంత్, జమాని కార్తిక్, పిట్టల శ్రీశైలం, నవీన్ పాల్గొన్నారు.

# యువ మోర్చ నాయకులు ఎంగి శ్రీధర్ ఆకస్మిక మృతి



**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**

బిజెపి యువ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు ఎంగి శ్రీధర్ ఆది వారం గుండె పోటుతో ఆకస్మి కంగా మృతిచెందారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గూడ నారు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాడ సానుబూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కౌకుంట్ల రమేష్, నరాల శ్రీనివాస , పాండు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలి



**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :**

భారత కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని అనాజిపురం మాజి ఎంపిటిసి రాయపురం నర్సయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అనాజిపుం గ్రామంలో భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని జ్ఞానమాల సమసర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మైలారం వెంకటేశ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు బాతిక అశోక్, మాజి సర్పంచ్ అందె సత్యనారాయణ, మాజి పాల సంఘం చైర్మన్‌లు ఏదునూరి మల్లేశం, బొల్లెపల్లి అశోక్, బొల్లెపల్లి అరవింద్, మాకోలు శివ, రాచమల్ల సందీప్, బిట్టు వెంకటేశ్, శ్రీరాం బాల్‌రాజ్, గోగు శ్రీహరి, మహేష్‌కుమార్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పైళ్ళ

**భూదాన్‌పోచంపల్లి రూరల్, జులై 31 ప్రభాతవార్త :**



మండలంలోని భీమనపల్లి గ్రామంలో కట్టమైసమ్మ తల్లి దేవాలయంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ చిటిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం నాయకులు కందాల భూపాల్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, కంటె లింగస్వామి, బత్తుల శ్రీశైలం గౌడ్, బాల్‌నర్సింహ, శ్రీకాంత్, అంకం పాండు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**భూదాన్‌పోచంపల్లి రూరల్, జులై 31 ప్రభాతవార్త :**

మండలంలోని పిలాయిపల్లి రంగనాయక లారీ యూనియ న్ అసోసియేషన్ సభ్యులు కాటిక మల్లేశ్ అకాల మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు యూనియన్ ఆద్వర్యంలో రూ.లక్ష 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగాల యాదగిరి, నాయకులు చుక్క లింగస్వామి, కాసుల జ్ఞానేందర్, బండిగారి తరుణ్, దోసపాటి శివరాజు, అందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ అవార్డు ప్రధానం

**గుండాల, జులై 31 ప్రభాతవార్త :**



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన పురోహితులు సరబోజు వెంకటేశ్వరాచార్యులుకు లలిత కళ సమైఖ్య సేవ ఆద్వర్యంలో బ్రహ్మ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ మహేంద్రవాడ వెంకటేశ్వర్‌రావు, ఎమ్మెల్సీ ఆకుల లలిత, విజయ్‌కుమార్, గూడ మదుసూదన్‌గౌడ్, సరబోజు రాజు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అడ్డగూడూర్, జులై 31 ప్రభాతవార్త :**

మండలంలోని కంచనపల్లి గ్రామం లో నిరుపేద కుటుంబమైన కందు కూరి మల్ల మ్మ కుటుంబానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మల్లమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ మల్లమ్మ భర్త కందుకూరి నర్సయ్య ఇటీవల అనా రోగ్యంతో మరణించడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న స్థితిగతులను తెలుసుకుని కొంత సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం మల్లమ్మ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చేడె బిక్షం, ప్రజానాట్యమండలి కందుకూరి వెంకన్న, తాపి మేస్త్రి సంఘం నాయకులు ఎల్లయ్య, నగేష్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి




**దేవరకొండ, జులై 31, ప్రభాతవార్త:**
నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన ఆల్లంపల్లి నర్సింహ్మా, జడ్పిటిసి మారుపాకుల అరుణసురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లేష్ జన్మదిన వేడుకలు



**కొండమల్లేపల్లి, జులై 31, ప్రభాతవార్త:**
కిషన్ నాయక్ వీరాభిమాని అయినటువంటి దేవరకొండ మండల తూర్పుపల్లి గ్రామ యువనాయకుడు అంకూరి మల్లేష్ జన్మదినం సందర్భంగా మన జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేవరకొండ నియోజకవర్గ ముద్దు బిడ్డ అఖిలభారత ఆది వాసి కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ స్వగృహంలో అంకూరి మల్లేష్ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చారగొండ వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సింగ్ (దేవరకొండ కోమటిరెడ్డి) నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శులు ఆమటి శివ, ఉకొండి యాదగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మహేష్, ఎన్ఎస్‌యుసి నాయకులు నానావత్ రాజా నాయక్ పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ కుడి కాలువ నీటి విడుదల చేసిన భారీ నీటి పారుదల శాఖా మాత్యులు అంబటి రాంబాబు

**నాగార్జునసాగర్, జులై 31, ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్ కుడి కాలువకు ఆంధ్రప్రదేశ్ భారీ నీటిపారుదల శాఖ మాత్యులు అంబటి రాంబాబు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహకరించి ఈ సంవత్సరం ముందస్తుగా జలాశయం నిండడం సంతోషకరంగా ఉందన్నారు. దీంతో సాగు త్రాగునీరు ముందస్తుగా విడుదల చేస్తున్నామని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డ్యాం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడి విద్యార్థిసేన చింతలపాలెం మండల కమిటి ఎన్నిక

**చింతలపాలెం జూలై 31 ప్రభాతవార్త**
లంబాడీ విద్యార్థిసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదావత్ రవిచంద్ ఆదేశాల మేరకు మండల కమిటి ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా మండల ంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన తులసీరామ్‌నాయక్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన హోదాను నిరంతరం బంజారాజాతిఅభివృద్ధి కొరకు, విద్యార్థి సమస్యలపై, గిరిజన రిజర్వేషన్‌పై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటికి, జిల్లా కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం సహాయ నిధి పేదలకు వరం



**వేములపల్లి, జులై 31, ప్రభాతవార్త:**
సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరంఅని వేములపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మొల్కపట్నం గ్రామ పంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన ఆరుగురు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం సీఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. మిర్యా లగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో సిఎం సహాయనిధి నుంచి మొకరాల కిరణ్‌కు రూ. 60వేలు, బారి మారయ్యకు రూ. 32వేలు, జెరిపోతుల నాగేందర్‌కు రూ. 44వేలు, రెమడాల నాగయ్యకు రూ. 22వేలు, కొలిపాక రేణుకయల్లమ్మకు రూ. 28వేలు మంజూరు కాగా ఆదివారం స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కరుణాకర్, మాజీ సర్పంచ్ పందుల జానకిరాములు, బారి లింగయ్య, పందుల సైదులు, బొమ్మగాని సైదులు, బారి వెంకన్న, కందిమళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, ఈట శ్రీను, రెమడాల భిక్షం, జెర్రిపోతుల హరి ష్, మోసాల శ్రీకాంత్, వడ్డగాని సైదులు, తరి సైదులు, రెమిడాల బిక్షం, ఈట నాగరాజు, పల్లె శంకర్, పందుల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పులగంబండతండ గ్రామపంచాయితీ పరిధిలోని జగనాతండకు చెందిన రమావత్ రామదాసు(35) ట్రాక్టర్ బోల్తాపడటంతో మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం రామదాసు ఈ నెల 30న సాయం త్రం తన అక్క బాణోతు అచ్చాలితో ట్రాక్టర్ తీసుకొని వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న పొలంలో బోల్తా పడటంతో ట్రాక్టర్ కింద రామదాసు ఇరుక్కొనిపోవడంతో తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రామదాసు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**నేరేడుచర్లటౌన్ జూలై 31 ప్రభాతవార్త**
ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతా రెడ్డిలు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నేరేడుచర్ల ము ని స్పాల్టీ పరిధిలో అన్ని వార్డులలో ప్రతి ఆదివారం 10 గంటలకు 10నిమిషాల కార్యక్రమంలో ఇంటి ఆవరణలో నిలిచి ఉన్న నీటిని క్లీనింగ్ చేసుకోవడం, పూలకుండీలు, కూలర్లు, కొబ్బరిచిప్పలు తదితర వాటిలో చేరిన నీటిని తొలగించి దోమల నివారణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు సోకకుండా ఇ ంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, తాళ్లూరి సాయి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజుకు చేరిన వీఆర్ఏల దీక్షలు

**తిరుమలగిరి జూలై 31 ప్రభాతవార్త**
వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ముఖ్య మంత్రి కెసిఆర్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న వీఆర్ఏల దీక్షలు ఆదివారం ఏడవరోజుకు చేరాయి. ఈ సందర్భంగా వీఆర్ఏల జిల్లా కార్యదర్శి ఆదేపల్లి నాగ మల్లేష్ మాట్లాడుతూ వీఆర్ఏలకు ముఖ్య మంత్రి కెసిఆర్ ఆసెంబ్లీలో ప్రకటించిన హామీ పేస్కేల్ అర్హత కలిగిన వారికి ప్రమోషన్, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల పిల్లలు హర్షిత్, వేణుశ్రీ ధర్నాలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మల్లెపాక వెంకటయ్య, చింతకాయల సత్తయ్య, పల్లెర్ల వెంకన్న, శేరి నారాయణ, ఆగేష్, క్రాంతి వీ ఆర్ఏలు తదితరులు పాల్గొనా న్నరు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వేములపల్లి, జులై 31, ప్రభాతవార్త:**
మండలంలోని జడ్పిహెచ్ఎస్ రావులపెంట పాఠశాలలో ఆదివారం 2008 -2009 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 12 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న స్నేహితులు ఆనాటి మధుర స్మృతులను చిన్ననాటి సంఘటనలను నెమరు వేసుకున్నారు. తాము చదివిన పాఠశాలతో పాటుగా తమ తోటి విద్యార్థులు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే సహకారం అందించేందుకు నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యను బోధించిన గురువులైన బోగోజు యోగేశ్వర్‌చారి, కాలం అరుణకుమారి, గుడిపాటి కోటయ్యలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రశాంత్, క్రాంతి, సతీష్, పవన్, శ్రీకాంత్, శ్రావణ్, లతీఫ్, నరేష్, జానకిరాములు, వేణు, రేణుక, శ్రీలత, అలివేలు, సైదులు, శ్రీనివాస్, నరేష్, జానయ్య, నాగేందర్, జ్యోతి, నవ్య, సునీత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు కార్పోరేట్ వైద్యం

– జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య



**నేరేడుచర్లరూరల్ జూలై 31 ప్రభాతవార్త**
గ్రామీణ ప్రాంతాలకు కార్పోరేట్ వైద్యం అందించడం అభినందనీయమని నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మిర్యాలగూడ రసా సూపర్ స్పెషాలిటి క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఖరీదైన వైద్యాన్ని సామాన్యులకు అందించడం ప్రశంసనీయమన్నారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్, సేవ్ ద లివర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ ఎస్.సోమశేఖర్‌లు పలు గ్రామాల నుండి వచ్చిన రోగులకు రూ.12 వేల విలువైన ఉచిత కాలేయ పరీక్షలను సుమారు 500 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎంజియు ప్రొఫెసర్ విజయ్‌కుమార్, ఎస్ఎంసి చైర్మన్ నరాల కిరణ్మయి, నాయకులు సుంకర రాంమ్మూర్తి, వస్కుల సుదర్శన్, రాజు, వైద్యసిబ్బంది రవి, శివ, రమేష్, వినోద్‌కుమార్, మహేష్, సైదులు, శేఖర్, వెంకన్న తదితరులు పాల్గొనా న్నరు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**తిరుమలగిరి జూలై 31 ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు. ఆదివారం మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డులో పిపిపిలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై ఇంటింటా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో కలుషిత నీటితో వచ్చే జబ్బులపై వ్యాధులు సంక్రమిస్తాయని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బకెట్లలో, పాత కూలర్లలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, బిల్ కలెక్టర్ యాదగిరి, రాములు త దితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం

**డిండి, జూలై 31 ప్రభాతవార్త**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామానికి చెందిన పిల్లి నర్సమ్మ భర్త వేధింపులు తట్టుకోలేక దిండిప్రాజెక్టు కాల్వలోపడి చనిపోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్నటువంటి చేపల వేటకు వెళ్లిన వాళ్లుచూడటంతో స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న వారికి సమాచారం అందించడంతో గ్రామ పంచాయతీ సిబ్బందితోపాటు మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల కాశన్న, టీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు యం.ఎ.ఖలీమ్ హుటాహుటీన అక్కడకు బయలుదేరికాలువలో పడిన అటువంటి ఆమెను గ్రామపంచాయతీకి సంబంధించిన సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్ అంజి కాల్వలోకి దూకి ఆమెను కాపాడారు. తదనంతరం పోలీసులకు అప్పజెప్పగా కుటుంబ సభ్యులను పిలిపించి నర్సమ్మను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు.

## 7వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె

పెన్ పహాడ్, జూలై 31, ప్రభాతవార్త:

తమ సమస్యల సాధనకై విఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా విఆర్ఏల సంగం జేఏసీ జిల్లా చైర్మన్ గొబ్బి నర్సయ్య సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విఆర్ఏలకు పెస్కెల్ అందించి, 57 సంవత్సరాలు నిండిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, అర్హులైన వారికి పదొన్నతి కల్పించాలని వారికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సౌకర్యా లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంగం మండల అధ్యక్షులు పఠాన్ జానీ పాషా, విఆర్ఏలు మద్దెల మధుసూదన్, మీసాల పద్మ, పఠాన్ జానీ పాషా, రాములు, వెంకటయ్య, ప్రభాకర్, వెంకన్న, భవాని, పిచ్చమ్మ, రాణి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తలూరు రమేష్‌కు పరామర్శ

నాగారం, జూలై 31, ప్రభాతవార్త:

ఇటీవల పసునూరు గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతుండగా కళ్లలో పడి అస్వస్థ కు గురైన చిత్తలూరు రమేష్‌ను ఆదివారం టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు బుక్క అంజయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి ఆదుకోవాలని అన్నారు. పరామర్శించిన వారిలో పస్నాల గ్రామపంచాయతీ సిబ్బంది గద్దం ముత్తయ్య కందగట్ల అంజయ్య తదితరులు ఉన్నారు.

## సైనికులకు తపాల శాఖ ద్వారా రాఖీలు

నాగారం, జులై 31, ప్రభాతవార్త:

ప్రాణాలను ఫణంగా పెట్టి దేశ సరి హద్దులను కాపాడుతున్న సైనికులకు రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాఖీలను తపాల శాఖ ద్వారా పంపే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఇన్స్పెక్టర్ గౌని సురేష్ గౌడ్ తెలిపారు. పౌరులు తమ రాఖీలను పూర్తిగా మూసివేసిన కవర్లో 41 రూపాయలు చెల్లించడం ద్వారా జవాన్ /సోల్జర్ కేరాఫ్ 1 సీబీపీఓ, న్యూఢిల్లీ అనే చిరునామాకు పంపవచ్చు అన్నారు.ఆగస్టు 10వ తేదీ వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని చెప్పారు. పౌరులు ఇలా పంపిణీ రాఖీలను సరిహద్దులోని సైనికులకు అందచేసేం దుకు ఆర్మీ పోస్టల్ సర్వీస్ ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. జాతీయ భద్రత దృష్ట్యా రాఖీలు ఉన్న కవర్లను పంపదలచిన వారు తమ చిరునామా లేదా ఏలాంటి సందేశం రాయకూడదని సూచించారు. ఆజాద్ కా అమృత్ మహోత్స వంలో భాగంగా సైనికులకు రాఖీలు పంపడానికి సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలు, కళాశాలలో తపాల శాఖ సిబ్బంది పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కుటుంబాన్ని పరమర్శించించిన మాజీ మంత్రి

పెన్‌పహాడ్, జూలై 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామ పంచాయతీ ఆవాసం లాల్ సింగ్ తండా గ్రామానికి చెందిన రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ అధికారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భుక్యా హట్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పెద్ద కర్మకు మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల బుజంగ రావు,మాజీ జడ్పీటీసీలు భూక్యా మంగమ్మ, పిన్నని కోటేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,సందీప్ రాథోడ్, మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## నరసాపురంలో ఆర్టీసీ అధికారులతో గ్రామసభ

రాజపేట, జూలై 31, ప్రభాతవార్త:

మండలంలోని నర్సాపురంలో గ్రామసభ నిర్వహించి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్ మా పిలుపుమేరకు రావడం జరిగింది. బస్సుని అందరు వినియోగించు కొని ఎక్కి లాభాల్లో ఉంచాలని కోరారు మా విలేజ్‌కి ఆర్టిసి బస్సు రాకపోవడంతో డిపో మేనేజర్ కలిసి రిక్వెస్ట్ చేయడం సర్పంచ్ గోపాల్ రెడ్డి కోరడంతో విలేజ్ రూట్ సందర్శించి సిద్దులు ఆర్టీసీ సీఐ స్కూల్ పిల్లల గురించి ఇబ్బంది జరుగుతుందని ఉదయం 8:30 సాయంత్రం 4:30 బస్సు నడపాలని కోరడం జరిగింది. మా విన్నపాన్ని మన్నించి తప్పకుండా మీకు బస్సును పంపిస్తానని డిపో మేనేజర్ మాకు హామీ ఇవ్వడం జరిగింది.

## కాచారం ఉత్సవాలకు కొత్తకోట ఎంపీపీ ఆహ్వానం

యాదగిరిగుట్ట, జూలై 31, ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం కాచారం సమీపంలోని కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పూజలకు ఆహ్వాన పత్రికను కొత్తకోట ఎంపిపి గుంత మౌనిక మల్లేష్‌ని అంజయ్య స్వామి యాదాద్రి లద్దును ఇచ్చి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో భేరిశెట్టి రామ్మోహన్, పులిమామిడి రమేష్, బచ్చు వెంకటరమణ, తాడేపల్లి శ్రీనివాస్, చెగుళ్లపల్లి బుచ్చయ్య శెట్టి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## యువత స్వసక్తితో ఎదిగేందుకు కృషి చేయాలి

తుంగతుర్తి, జూలై 31, ప్రభాతవార్త:

నేటి యువత స్వసక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో దక్షశ్రీ వాటర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా యువత స్వసక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు సాగాలన్నారు. యువత నైపుణ్యాలను అందుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల సైదులు, బొంకురి మల్లేష్, కటకం రవి, మధు, కొండ కిరణ్, పత్తిపురం సాయిరాం, కొండ సందీప్, కొండ మధు, ఎస్‌కె యాకూబ్, పాషా, వీరబోయిన ఉపేందర్, బొంకూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరుకు సాగు జలాలు అందే వరకు సిపిఐ నిరంతర పోరాటం

రాజాపేట, జూలై 31, ప్రభాతవార్త:

ఆలేరుకు సాగునీరు సాధించేవరకు సిపిఐ అవిశ్రాంత పోరాటం ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందే వరకు సిపిఐ అవిశ్రాంత పోరాటం చేస్తూనే ఉంటుందని యాదాద్రి బువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. ఆదివారం రాజాపేట మండలం పొట్టిమర్రి వద్ద నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గం లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గతంలో సాగునీటి కోసం సిపిఐ అనేక పోరాటాలు పాదయాత్రలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు మాత్రమే సాగునీటి కోసం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయారని ఆయన విమర్శించారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయడం లేదని వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి బీడీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యాలను ఈ మహాసభలో చర్చించి కార్యాచరణ రూపొందించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాముకుంటకు చెందిన పట్నం శ్రీరాములు తన అనుచరులతో సిపిఐ పార్టీలో చేరగా జిల్లా కార్యదర్శి కండువా కప్పి ఆహ్వానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడ్డుల ఆదినారాయణ, మండల పార్టీ అసిస్టెంట్ సెక్రటరీ ఇంజ హేమలత, దిరగొల్ల సత్తయ్య, కే .రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల విచారణలో జాప్యం

మేళ్ళచెరువు జూలై 31 ప్రభాతవార్త

రెవిన్యూశాఖలో గ్రామసేవకుల సమ్మె వలన ప్రతి నిత్యం కార్యాలయానికి వచ్చే దరఖాస్తులను విచారించడంలో, పరిశీలించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, దరఖాస్తుల విచారణ కార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయిందని మండల రెవిన్యూ గిర్దావర్లు ఆర్‌డివోకు వినతిపత్రాన్ని అందజేశారు. దరఖాస్తుల విచారణ కార్యక్రమాలకు జరుగుతున్నఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేయాలని ఆర్‌డివోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావుతో పాటు పలువురు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## చెరువు కట్టకు గండి పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు

పెన్‌పహాడ్, జూలై 31, ప్రభాతవార్త:

చెరువు కట్టకు అక్రమంగా గండి పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్ లింగయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్నగారే కుంట గ్రామపంచాయతీ పరిధిలో కొత్త కుంటను ఆక్రమించేందుకు అదే తండాకు చెందిన ధరావత్ నాగేష్, ధరావతు నాగు అనే వ్యక్తులు జెసిబితో కట్ట నడిమధ్యలో గండి పెట్టి ఆక్రమించడానికి ప్రయత్నించగా స్థానికులు ఫిర్యాదు మేరకు తాము వెళ్లే సరికి అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ ఆస్తిని అక్రమించేందుకు ప్రయస్నం చేసినట్లు తెలిపారు. కట్ట నడిమధ్యలో గండి పెట్టడంతో నీరంతా వృధా అయ్యాయని ఆయకట్టు రైతులు పంటలు పండించుకునే అవకాశం లేకుండా పోయిందని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కటకం జనార్ధన్‌కి నివాళులు అర్పించిన డిసిసిబి చైర్మన్ గొంగిడి

రాజపేట, జూలై 31, ప్రభాతవార్త:

యాదాద్రి బువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కటకం జనార్దన్ ఇటీవల అనారోగ్యంతో మరణించినందున చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆగస్టు 1న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి




సూర్యాపేట, జూలై 31, ప్రభాతవార్త:

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలుకు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఆగస్టు 1న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి యాదగిరి రావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది వ్యవసాయ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వారికి కనీస వేతనాలు నిర్ణయించి చట్ట బద్ధత కల్పించాలని అన్నారు. వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మికుల గురించి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. చారిత్రాత్మకంగా వచ్చిన ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. వలసల నివారణకు ఈ పథకం తోడ్పడుతున్నదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల తోడ్పడుతున్నదని అన్నారు ఉపాది హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు ధోరణితో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని చెప్పారు. దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల ముసుగులో వ్యవసాయ కార్మికులకు భూపంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయకపోగా, ఇళ్ల స్థలాల కోసం అంటూ దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బడా కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించేందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భారీ వర్షాలకు వరి, పత్తి పంట మొత్తం దెబ్బతినడంతో వ్యవసాయ కార్మికులు పని దినాలను కోల్పోయారన్నారు. రైతులకు పంటనష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చౌకదుకాణాల ద్వారా 18 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలన్నారు. అందుకు ఆగష్టు 1న దేశ వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముందు జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిటియు జిల్లా గ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి ,రైతు సంఘం జిల్లా నాయకులు నారాయణ వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తీగల లింగయ్య ,సిఐటియు జిల్లా నాయకులు మామిడి సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నేత కామ్రేడ్ లింగన్నకి నివాళులు



సూర్యాపేట, జూలై 31, ప్రభాతవార్త:

సూర్యపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రతిఘటన పోరాట యోధుడు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అమరుడు కామ్రేడ్ లింగన్న మూడవ వర్ధంతి సందర్భంగా తన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీల ముద్దుబిడ్డ ప్రతిఘటన పోరాటం యోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లింగన్న మరణించి మూడు సంవత్సరాలు అవుతుంది కామ్రేడ్ లింగన్న ఏ ఆశయం కోసం నిలబడ్డాడు వారి ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ముందుండి పనిచేస్తుందని కామ్రేడ్ లింగన్నను గుండాల దగ్గర రోళ్లగడ్డలో రాజ్యం ఎన్కౌంటర్ చేసిందని ఎన్కౌంటర్లతో ఉద్యమాలను అణిచివేయటం ఉద్యమాన్ని నీరుగాచటం ప్రభుత్వాలకు పద్ధతి కాదని, పేదల పక్షాన నిలబడి నిరంతరం శ్రమించే జీవుల రాజ్యం వచ్చేంతవరకు ఎర్రజెండా నీడలోనే పయనించాలని ఆ ప్రయాణంలో కొనసాగుతున్న లింగన్నను ఎన్కౌంటర్ చేయడం సరైన పద్ధతి కాదని తను నమ్మిన సిద్ధాంత రాజకీయాలు ప్రతిఘటన పోరాటం పంథా వెలుగులో ప్రజలు పయనించాలని ప్రజానీకాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పీ.వై.ఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, పీ.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పార్టీ డివిజన్ నాయకులు దేశోజు మధు, బొల్లు పవన్,వీరబోయిన రమేష్, ప్రదీప్,ప్రవీణ్, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

కోదాడ రూరల్, జూలై 31 ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ ఇంచార్జి పచ్చిపాల వేణుయాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ప్రదర్శనకు ముఖ్య అతిధిగా విచ్చేసి ఫోటో ప్రదర్శనను తిలకించి ఆయన మాట్లాడుతూ దాదాపు 200 ఏళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన ఉద్యమమే జాతీయ ఉద్యమం అన్నారు. ఆంగ్లేయుల అరాచక పాలనకు చరమగీతం పాడి స్వేచ్ఛాగీతం ఆలకించి సమున్నత భారతవాణి తలెత్తుకుని 75 వసంతాలు అని, ఎందరో బలిదానాల త్యాగాల ఆత్మార్పణాల మధ్యన సాగిన ఈ పోరాటం ప్రపంచానికే పాఠం నేర్పిందన్నారు. ఆనాటి భారత సుదీర్ఘ సంగ్రామంలో ఎందరో వీరులయ్యారన్నారు. ఎందరు అమరులైనా మనకు స్వేచ్ఛాయుత భారతవాణి కల్పించారన్నారు. అదే విధంగా భారత స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిన్నెరబోయిన రామారావు, కాసర్ల శ్యాంసుందర్, నెమలి సుధాకర్, ఎస్‌కె రహీం, మాదాసు ఉపేందర్, కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, కుంచం నవీన్ పాల్గొన్నారు.

# నమూనా పరీక్షలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

కోదాడ టౌన్, జూలై 31 ప్రభాతవార్త

నమూనా పరీక్షలు రాయడంతో అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని కోదాడ డివిజన్ విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, ఎస్వీ విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో శ్రీ సాయి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐ ఉద్యోగాల నమూనా పరీక్ష పత్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో ఉద్యోగాల సాధనలో పోటీతత్వం అధికంగా ఉందని, ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు వివేచనతో పరీక్షలు రాయాలన్నారు. నమూనా పరీక్షలో చేసిన పొరపాట్లు ప్రధాన పరీక్షల్లో చేయకుండా చూసుకోవాలన్నారు. ఆశయసాధన కోసం నిరంతరం అభ్యసనలో ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, నగరాలకు ధీటుగా కోదాడ పట్టణంలో అందుబాటులో సాయి కోచింగ్ అకాడమీ ఏర్పాటు చేసి అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన నిర్వాహకులు అనంతారపు కృష్ణయ్య అభినందనీయులన్నారు. నిర్వాహకులు అనంతారపు కృష్ణయ్య పరీక్షా విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతారపు బ్రహ్మం, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, చారి, ఇటికాల సురేష్, ఎండి హమీద్, రామకృష్ణారెడ్డి, నరసింహారావు, గిరిప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష

నడిగూడెం, జూలై 31 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం జరిగిన 6, 7, 8, 9 తరగతుల బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 480 మంది విద్యార్థులకు గాను 378 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 102 మంది విద్యార్థులు గైర్హాజ రైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. గంట ముందు గానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఓఎంఆర్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని నల్లగొండ ప్రాంతీయ సమన్వయ అధికారిణి(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

నడిగూడెం, జూలై 31 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు సోకకుండా అవగాహన కల్పించాలని డాక్టర్ గౌతమ్ నరేష్ అన్నారు. స్థానికంగా ఆదివారం ఆర్ఎంపిలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేందుకు ఆర్ఎంపిలు కూడా కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు తెలియపరచి నివారణ చర్యలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిలు కృష్ణ, వీరబాబు, సైదులు, సంపత్, వెంకటరెడ్డి, గామయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో బోరు నిర్మాణం

నడిగూడెం, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని వేణుగోపాలపురం గ్రామ శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బోరు నిర్మాణం చేపట్టారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సహకారంతో బోరు నిర్మించినట్లు సర్పంచ్ గండమళ్ల స్వరూపా వెంకన్న తెలిపారు. బోరు నిర్మాణంతో భక్తులకు మంచి నీటి సౌకర్యం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, లాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి విద్యార్థి సేన మండల అధ్యక్షుడిగా గుగులోతు శివ ఎన్నిక

మునగాల, జూలై 31 ప్రభాతవార్త

లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ముడావత్ రవిచంద్ ఆదేశాల మేరకు మండల లంబాడి విద్యార్థి సేన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గుగులోతు శివను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన భాధ్యతలను గిరిజన, బంజారా అభివృద్ధి కోసం, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలునాయక్, అధికార ప్రతినిధి విజయ్‌నాయక్, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు, గిరిజన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యవసర మత్స్యశాఖ ఎన్నిక పట్ల గ్రామస్తుల ఆగ్రహం

ఆంతర్యం తేల్చాలని అడ్డుకున్న గ్రామస్తులు



అధికారుల కారును అడ్డుకుంటున్న గ్రామస్తులు

మునగాల, జూలై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో మత్స్యశాఖ అత్యవసర ఎన్నిక పట్ల ఆంతర్యమేమిటని గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఇటీవల రెండు పార్టీల వర్గపోరులో మత్స్యకార్మిక సంఘంలోని సభ్యులను తొలగిస్తూ నూతన కమిటీని ఎన్నుకోవాలని జిల్లా మత్స్యసహకారశాఖ అధికారికి నివేదిక అందించడంతో ఆదివారం గ్రామంలో మత్స్యశాఖ ఎన్నిక నిర్వహించేందుకు గ్రామంలోకి అధికారులు హాజరయ్యారు. దీంతో విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు శాఖాధికారుల మధ్య వాగ్వాదం జరగడంతో పాటు పాత సభ్యులను తొలగించి నూతన సభ్యులను అకస్మాత్తుగా నియమించడమేమిటని ప్రశ్నిస్తూ అధికారుల కారును గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామస్తులను శాంతింపజేసి పరిస్థితిని అదుపు చేశారు. తాత్కాలికంగా ఎన్నికను నిలిపివేశారు. దీంతో గ్రామస్తులు సద్దుమణిగారు. గ్రామంలో రెండు, మూడు గంటల పాటు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిఐ ఆంజనేయులు, ఎస్ఐ బాలునాయక్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న విఆర్ఎల సమ్మె

నాంపల్లి, జూలై 31 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల విఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 7వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ విఆర్ఎలకు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ ప్రకారం పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి వెంకటయ్య, కోరె యాదగిరి, భూతం వెంకటయ్య, పగిళ్ల శ్రీను, బేగరి గిరి, జనుకుల జంగయ్య, గంటేల చంద్రయ్య, జిలాల్లబోయిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జయప్రదం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త

ఆగస్టు 7వ తేదీన జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జయప్రదం చేయాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భానుగౌడ్, పందుల రాములుగౌడ్, కుక్కడపు ముత్యాలుగౌడ్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, కేశవులు గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

మర్రిగూడ, జూలై 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన గుండె పూరి ముత్తమ్మ మృతి చెందడంతో శనివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సాను భూతిని తెలిపారు. తక్షణ ఆర్థిక సహాయంగా ఆయన రూ. 10 వేలు భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న, ఐతగోని యాదగిరి, ఉపసర్పంచ్ నందికొండ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు చౌదరి, రేణుకుంట్ల నరేందర్, ఐతగోని వెంకటయ్య, ఐతగోని నర్సింహ, వరికుప్పల శ్రీను, గూడపూరి శ్రీను, దాసరి వెంకటేష్, దాసరి గణేష్, మేతరి శంకర్, మునుగోడు వైస్ ఎంపిపి అనంత వీణ స్వామిగౌడ్, వనం నిర్మల యాదయ్య, జంగిని నాగరాజు, బీసం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఎంఈవో మృతి పట్ల సంతాపం



కేతేపల్లి, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ బావ, రిటైర్డ్ ఎంఈవో మందడి వెంకట కిషన్ మృతి చెందడంతో ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భాద్యులు దైద రవీందర్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, నేతి అనిల్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు చిరంజీవి, ఉపేందర్, నరేష్, ఆలీపాష, నాగరాజు, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య సదుపాయాలకు ఆమడదూరంలో మునుగోడు నియోజకవర్గం

మునుగోడు, జూలై 31 ప్రభాతవార్త

విద్య, వైద్య సదుపాయాలకు మునుగోడు నియోజకవర్గం ఆమడ దూరంలో నిలిచిపోయిందని టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు నల్లగొండ అంజి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టిఎస్‌యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1967లో నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడిన మునుగోడులో ఇంత వరకు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు లేకపోవడం పట్ల మునుగోడు నియోజకవర్గాన్ని పాలించిన పాలకులకు మునుగోడు అభివృద్ధిపై ఉన్న శ్రద్ధ ఏమిటో తెలుస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నికలు మునుగోడు అభివృద్ధి కోసమా, నాయకుల వ్యక్తిగత స్వలాభం కోసమా అని నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. ఒ ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు శివ, నియోజకవర్గ కోఆర్డినేటర్ పులకరం శివ, లింగుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు చేసుకోవాలి

నిడమనూరు, జూలై 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపదికన భోదించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. 6, 7, 8 తరగతులకు ఇంగ్లీష్ భోధించుటకు బిఇడి పూర్తి చేసి టెట్ అర్హత కలిగిన వారు, 9, 10 తరగతులకు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులకు భోధించుటకు గణితం భోదించుటకు ఎంఎస్‌సి, బిఇడి అర్హత కలిగిన వారు, బోటనీ సబ్జెక్టు భోధించుటకు బోటనీ సబ్జెక్టులో ఎమ్మెస్సీ పూర్తి చేసి బిఇడి అర్హత కలిగిన వారు ఈ నెల 4వ తేదీ వరకు ఆదర్శ పాఠశాలలో ధరఖాస్తులు అందజేయాలన్నారు. డెమో క్లాస్‌ల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు.




## బంగారు మాట

తేనెటీగ పువ్వు పరిమళాన్ని, వర్ణాన్ని ఏమాత్రం దెబ్బతీయకుండా తేనెను ఎలా సేకరిస్తుందో వివేకవంతుడు కూడా అలా ప్రవర్తించాలి **- తాపీ ధర్మారావు**

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలచే ఆనందం మరొకటి లేదు. **- రవీంద్రనాథ్ ఠాగూర్**

అడగకుండానే చెప్పడం అవివేకం. అడిగితే తెలిసీ చెప్పకపోవడం అహంకారం. **- స్వామి వివేకానంద**

## బొమ్మలు వేయండి....



## ముద్ర — అయ్యదేవర కాళేశ్వరరావు



ఆంధ్ర దేశపు మట్టి అదిమాకు కనకము
ఆంధ్రదేశపు జలము అమృతంపు రసము
ఆంధ్రదేశపు గాలి అది మాకు ప్రాణము
ఆంధ్రదేశమే మాకు అమరదైవతము
- అయ్యదేవర

అగ్ర జాతీయ నాయకునిగా, సంఘ సంస్కర్తగా, గ్రంథాలయ స్త్రీ స్వాతంత్ర్య, వయోజన విద్యా ఉద్యమాల వైతాళికునిగా అనేక సేవలందించిన అయ్యదేవర కాళేశ్వరరావు **1881** జనవరి **22**న కృష్ణా జిల్లా నందిగామలో జన్మించారు. తల్లిదండ్రులు లక్ష్మయ్య వరలక్ష్మమ్మ. మద్రాసు విశ్వవిద్యాలయంలో న్యాయవాద పట్టా పొందారు. **1906** నుండి విజయవాడ సబ్‌కోర్టులో **14** ఏళ్ళు న్యాయవాదిగా పనిచేశారు. **1913**లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహా సభల నుండి ఆంధ్రోద్యమంలో ఉన్నారు. గాంధీయ ువాదిగా, కాంగ్రెస్ వాదిగా పేరుగాంచారు. స్వాతంత్ర్యపోరాటంలో **4** సార్లు జైలు కు వెళ్ళారు. **1923-30** మధ్య రెండు పర్యాయాలు బెజవాడ మున్సిపల్ అధ్యక్షులుగా ఉన్నారు. **1930**లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. పల్లెలే పట్టు గొమ్మలని, చేతివృత్తులు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహిం చాడు. వ్యవ సాయంపై ప్రజలకు అవగాహన కల్పించాడు. విశాలాంధ్ర స్థాపనకు కృషి చేశారు. అనేక గ్రంథాలు, వ్యాసాలు రాశాడు. గ్రంథాలయోద్యమంలో ప్రముఖంగా పనిచేశారు. విజయవాడ గవర్నర్‌పేటలో రాజారామ్మోహన్‌రాయ్ గ్రంథాలయాన్ని స్థాపించారు. కొమరాజు లక్ష్మణరావు స్థాపంచిన విజా 'న చంద్రిక గ్రంథమండలిలో కార్యదర్శిగా పనిచేశారు. వీరు జైలులో ఉన్నకాలంలో ఫ్రెంచి విప్లవ చరిత్ర. అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర, తురుష్క ప్రజాస్వామ్యం, చీనా జాతీయాద్యమ చరిత్ర, ఈజిప్టు చరిత్ర అనే గ్రంథలు రాశాడు. **1926, 37,46,55** సం.లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో విజయ వాడకు ప్రాతినిద్యంవహించాడు. మద్రాసు శాసనసభకు చిఫ్‌విప్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రభావంతో సంఘ సంస్కరణపై మక్కువ చూపాడు. బ్రహ్మ సమాజ కార్యకలాపాలలో పాల్గొన్నాడు. బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో, హోంరూల్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. **1947**లో మద్రాసు శాసనసభలో బహు భార్యత్యపు నిషేద బిల్లు ను ప్రవేశపెట్టాడు. **1955**లో విజయవాడ నుండి ఎన్నికై తొలి శాసన సభకు సభాపతిగా ఎన్నుకోబడ్డాడు. **1956** నుండి **62** వరకు ఆ పదవిలో ఉన్నారు. **1962** ఎనినకల్లో గెలిచినప్పటికి ఫలితాలకు ముందురోజే ఆయన స్వర్గస్తులైనారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఔరవ డాక్టరేట్‌తో వీరిని సత్కరించింది. భారత ప్రభుత్వం పద్మభూషణ్‌తో గౌరవించింది. 'నా జీవిత కథ-నవ్యాంధ్రం' అని తన స్వీయ చరిత్రను రసుకున్నారు. నిమ్నజాతి ఉద్ధరణ, సహపంక్తి భోజనం, విగ్రహారాధన నిషేదం, మతాంతర కులంతర వివాహాలను ప్రోత్సహించాడు. హిందుధర్మ పునుద్దురణకు కృషి చేశాడు. 'ఉపనిషత్ పాఠములు' అనే పుస్తకం రాశాడు. పరిపాలనా, వ్యవహారమంతా మాతృభాషలోనే జరపాలని ఆకాంక్షించాడు. వీరు **1962** ఫిబ్రవరి **26**న పరమపదించారు. విజయవాడలో పేరొందిన మున్సి పల్ మార్కెట్ పేరును పెట్టి కాళేశ్వరరావు మార్కెట్‌గా పిలుస్తున్నారు.

## ఆడుకో సుడోకు-216

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 7 | | | | |
| | 5 | 4 | 2 | | 8 | 1 | 6 | |
| 6 | | | | 9 | | | | 4 |
| | | 9 | 7 | | 2 | 4 | | |
| 5 | 4 | | | | | | 3 | 6 |
| | | 6 | 5 | | 3 | 9 | | |
| 8 | | | | 2 | | | | 5 |
| | 7 | 2 | 4 | | 6 | 3 | 1 | |
| | | | | 8 | | | | |

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు అడ్డంగా, నిలువ్గా నింపాలి. ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. ప్రతి చదరంలోను 1 నుంచి 9 అంకెలు రావాలి.

పజిల్ -215 పరిష్కారం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 4 | 6 | 1 | 8 | 5 | 2 | 3 | 9 |
| 1 | 2 | 3 | 7 | 4 | 9 | 8 | 5 | 6 |
| 8 | 5 | 9 | 6 | 2 | 3 | 7 | 1 | 4 |
| 5 | 8 | 1 | 3 | 7 | 4 | 6 | 9 | 2 |
| 9 | 7 | 4 | 5 | 6 | 2 | 3 | 8 | 1 |
| 3 | 6 | 2 | 9 | 1 | 8 | 4 | 7 | 5 |
| 6 | 1 | 5 | 2 | 3 | 7 | 9 | 4 | 8 |
| 4 | 9 | 7 | 8 | 5 | 6 | 1 | 2 | 3 |
| 2 | 3 | 8 | 4 | 9 | 1 | 5 | 6 | 7 |

## కనుక్కోండి చూద్దాం!

1. వంట దినుసులో సాలుట
   చింటూ అడిగాడుపేరు చెప్పండంటూ
   వంటా విడ చెపిందది
   వంటావిడ చెప్పెనేంటి పసగల మొగ్గా
2. ఇది జలపుష్యం పేరే
   ఇది చర్మపువ్యాధి లాగ ఎరుగుదురంతా
   అది ఏంటో తెలిసినచో
   బదిరీతో చెప్పునువ్వు బంగరు మొగ్గా
3. సమక్కతోడు దేవత
   గుమ్మారని చెప్పెపేరు గుడిలో మాకే
   సమక్కతోడ దెవరో
   తిమ్మన్నకు చెప్పు నువ్వు తెలివగు మొగ్గా
4. తెలుగు నపైనా పిల్స్
   పలుక మనుచు అడిగినారు పంతుగారే
   తెలుగున దానికి పేరును
   తెలుపు మిపుడు నువ్వునాకు తెలివగు మొగ్గా
5. ఏమీ తెలియని రీతిని
   ఆమని నటియించినాది అత్తారింట్లో
   ఆమని నటనను గచిరో
   కోమలి పలికిందదెట్లు గురిగల మొగ్గా
6. గిరిగలని కొండ కాదుట
   గిరిగల రౌడీ తనంబు గిరితోనంటూ
   గిరిజట పలికెను బడిలో
   గిగల ఆపదవాదేంటి గెలుపుల మొగ్గా
7. తిరుపతి వెళ్లొచ్చానని
   తిరుమల ఇచ్చింది నకి తీపి ప్రసాదం
   తిరుమల తెచ్చిందేంటో
   సరళకు లడ్డూతోటి చెప్పు చక్కని మొగ్గా

**జవాబులు:** 1. గసగసాలు 2. తామర 3.సారక్క 4.అనసపండు 5.నంగనాచి 6. దాదాగి 7.లడ్డూ

## పదవత్తులం

**ఇక్కడ ఉన్న ఆధారాలతో తగిన పదాలు వెతకండి!**




### ఆధారాలు..

1. తొట్రుపడు, గొంతు సరించు శబ్దం
2. పరిహాసము, ఉన్నత పదము
3. కనుట, అధికారము
4. వేల ఇచ్చి కొనువాడు, విలువ కాదు
5. దూడ శిఖరం, పాడి పశువ్వు
6. పార్శ్వము, దగ్గర సమీప ప్రదేశం
7. ఉన్నతి, అతిశయము, తంగులు
8. అతిశయించు
9. ఎగిరిపండు
10. ఎగిరిపడు, దూకు

**పదాలు:** 1. క్రేటు 2.క్రేడి 3. క్రేణి 4.క్రేత 5.క్రేపు 6.క్రేవ 7.క్రేళ్లు 8.క్రేళ్లుబ్బు 9.క్రేళ్లుసను 10.క్రేళ్లురుకు

## దారేది ..



## రంగులు వేస్తారా?



## 18 కేంద్రాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 79.44 శాతం విద్యార్థుల హాజరు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి



నడిగూడెం, జూలై 31 ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం నిర్వ హించిన బా్యక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నల్లగొండ జిల్లా లో 11 కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలో 5 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 కేంద్రాలను కేటాయించినట్లు ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తెలి పారు. 6,7,8,9 తరగతుల్లో బ్యాక్ సీట్ల భర్తీకై ప్రవేశ పరీక్షను నిర్వ హించారు. నల్లగొండ జిల్లాలో 6,7,8,9 తరగతుల్లో ప్రవేశ పరీక్షకు గాను 5312 మంది విద్యార్థులకు గాను 4182 మంది పరీక్షలకు హాజరైనట్లు 78 .73 శాతం హాజరు శాతం నమోదైందని ఆమె తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 2347 మంది విద్యార్థులకు గాను 1863 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 79.38 శాతం హాజరు నమోదైందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 886 మంది విద్యార్థులకు గాను 743 మంది పరీక్షలు రాశారన్నారు. 83.86 శాతం నమోదైందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 18 కేంద్రాల్లో 6, 7, 8, 9 తరగతుల్లో 8545 మంది విద్యార్థులకు గాను 6788 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 79.44 శాతం హాజరు నమోదైనట్లు ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించామన్నారు. నడిగూడెం, ఇమాంపేట, పరీక్షా కేంద్రా లను ఆర్‌సీవో అరుణకుమారి తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## మోడల్ కానిస్టేబుల్ పరీక్ష విజయవంతం

నల్లగొండ టౌన్, జులై 31 ప్రభాతవార్త:



భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ డిగ్రీ కళాశాలలో నిర్వ హించిన మోడల్ కానిస్టేబుల్ పరీక్ష విజయవంతం అయి ందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తెలిపారు. ఈ మోడల్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నప త్రాలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు పెరుమాళ్ళ వెంకటేష్ కాకతీయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డితో కలి సి విడుదల చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో మోడల్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంద ర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థులకు అవ గాహన కల్పించడానికి ఈ మోడల్ టెస్ట్ ఉపయో గపడుతుందన్నారు. రేపు జరగబోయే కానిస్టేబుల్ టెస్ట్‌లో అభ్యర్థులంతా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగం పొందాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీ గా ఉన్న ఉద్యోగాల వీటిని భర్తి చేయాలన్నారు. అగ్నిపత్ పథక ం ద్వారా దేశ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీని వల్ల నిరుద్యోగం పెరిగే అవకాశం ఉందన్నారు. దీన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్, ఆమనగంటి గోపినాథ్, డివైఎ ఫ్ఐ నాయకులు పాలది కార్తీక్ కర్లపూడి రాము ఎకనామిక్ ప్యాకల్టీ నరేష్ కువార్ లెక్చరర్ పాల్వాయి రవి బురుగు గోపికృష్ణ బండ మహేష్, అయితగాని శ్రవణ్ బొడ్డు నరసింహ ఉపేందర్ గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తనయునికి తలకొరివి పెట్టిన తల్లి

భువనగిరి, జులై 31 ప్రభాతవార్త :



తనయునికి తలకొరివి పెట్టిన సంఘటన ఆదివారం పట్టణంలోని ఆర్బిన గర్‌లో చోటు చేసుకుంది. పట్ట ణానానికి చెందిన బిజెవైఎస్ జిల్లా ఉపాద్యక్షులు ఎంగి శ్రీదర్ తెల్ల వారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి వివాహం కాకపోవడంతో పట్టణంలో నిర్వహించిన అంత్యక్రియల సందర్భంగా త ల్లి ఆదిలక్ష్మి తలకొరివి పెట్టగా స్థానికులను కంటతడి పెట్టించింది. కాగా మృతునికి ఐదుగురు అక్కా చెల్లెల్లు ఉండగా ఒక్కగానొక్క కొడుకు ఆకస్మికంగా మృతిచెందడంతో తల్లి, సోదరీమనుల రోదనలతో స్థానికులను కలిచివేసింది. కాగా మృతుడు పట్టణంలోని ప్రయి వేట్ బ్యాంకులో పనిచేస్తుండగా మృతుని అంత్యక్రియల్లో బిజెపి జిల్లా అధ్య క్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బిజెపి నాయకులు పాశం బాస్కర్, పిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవి కుమార్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు జనగాం కవిత నర్సింహచారి, పచ్చాల హేమలత జగన్ పాల్గొన్నారు.

# రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేయాలి

నల్లగొండ టౌన్, జులై 31 ప్రభాతవార్త:



సంవత్సరం పాటు ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని పోరాటాలు జరిగిన సందర్భంలో రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సంవత్సరం పాటు రైతాంగం పోరాటం చేసి ప్రభుత్వాన్ని దిగివచ్చి చట్టాలు రద్దు చేసే వరకు పోరాడరని అన్నారు. ఆ సందర్భంలో రైతు పండించిన పంటకు గిట్టుబాటు అయ్యే విధంగా కనిసం మద్దతు ధర చట్టాన్ని చేసి పార్లమెంట్‌లో ఆమోదింప చేస్తామని ప్రకటించి మోసం చేసిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టం ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళ జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, చేతి వృత్తిదారుల సంఘాల నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కనీస మద్దతు ధర చట్టం కోసం జరిగే రైతాంగ పోరాటాలకు మద్దతుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, రైతులు కుంభం కృష్ణారెడ్డి, నలుపరాజు సైదులు, తుమ్మల పద్మ, కొండా అనురాధ, భూతం అరుణకుమారి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, బొల్లు రవీందర్, గనిపల్లి రాములు, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, ఉప్పల గోపాల్, మందడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఎలుకలతో హాస్టల్ విద్యార్థుల సహవాసం...!

ఎలుకల మెడలో గంట కట్టేదెవరు...?

ఆందోళన చెందుతున్న విద్యార్థులు

పట్టించుకోని అధికారులు

పెన్ పహాడ్, జూలై 31, ప్రభాతవార్త:



గురుకులంలో విద్యార్థులను రాత్రిపూట హాస్టల్‌లో నిద్రిస్తున్న సమయంలో కరుస్తున్న ఎలుకలతో సహవాసం చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది విద్యార్థులు ఎలుకల భయంతో రాత్రిపూట నిద్రపోవాలంటే భయపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల సింగారెడ్డి పాలెం గురుకుల పాఠశాలను దోసపహాడ్ గ్రామ శివారులోని అద్దెబావనంలో 6వ తరగతి నుండి 10 తరగతి వరకు నిర్వహిస్తున్నారు ఈ పాఠశాలలో సుమారు 480 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. హాస్టల్ నిర్వహణ సరిగా లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి హాస్టల్లో విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు కరు స్తున్నట్లు విద్యార్థులు, విద్యార్థుల, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఎలుకలు కరుస్తున్నాయని కరిచిన విద్యార్థులనే పదే పదే కరుస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్ళకుండా గుట్టుచప్పుడు కాకుండా స్థానిక పెన్ పహాడ్ ప్రభుత్వ వైద్యశాలలో గుట్టుచప్పుడు కాకుండా వైద్యం చేస్తున్నట్లు విశ్వనీయ సమాచారం ఇలా తల్లిదండ్రులకు తెలియకుండా వైద్యం చేయడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులకు ఏం జరుగుతుందోనని ఆలస్యంగా తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన గురౌతున్నారు శనివారం నలుగురు విద్యార్థులకు(బాలికలు) ఎలుకలు కరవగా వైద్యం చేయించినట్లు సమాచారం ఆదివారం విద్యార్థులు తల్లిదండ్రులకు విషయం తెలియజేయగా సమాచారం బయట పడింది అయితే గత సంవత్సరం కూడా విద్యార్థులను ఎలుకలు కరిచినట్టు సీనియర్ విద్యార్థులు చెపుతున్నారు తరచూ కరుస్తున్న కూడా పాఠశాల అధికారులు, యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గురుకుల విద్యాలయాల్లో తమ పిల్లలను చదివించాలని ఆసక్తితో విద్యార్థులను పంపించగా అక్కడ వసతులు,పాఠశాల నిర్వహణ సరిగా లేదంటూ తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అన్నం, కూరల్లో పురుగులు వస్తున్నాయంటూ, విద్యార్థులు చెపుతున్నారు టాయిలెట్స్ జాం కావడంతో దుర్వాసన వస్తున్నట్లు చెపుతున్నారు మొత్తంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంధి పాఠశాల, హాస్టల్ తమ ఇష్టనుసారంగా వ్యవరిస్తున్నారని పీర్యాదులొస్తున్నాయి. ఈప్పటికైనా ప్రిన్సిపల్ శ్రద్ద తీసుకుని విద్యార్థులు అసౌకర్యానికి గురి కాకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పార్టీ నిర్ణయాన్ని స్వాగతించాలి

నల్లగొండ టౌన్, జూలై 31 ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గురించి గానీ, వారి వ్యక్తిగత విషయాల గురించి గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు.అభిమానులు ఎవ్వరు కూడా వారిపై అనుచితమైన వాక్యలు చేయవద్దని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజగోపాల్‌రెడ్డి మన కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యులుగా, శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవ చేసిన వ్యక్తి అన్ని, ఆయన దానిని మర్చిపోకూడదని, పార్టీలో కొనసాగుతారా లేదా అనేది వారి వ్యక్తిగతనికి సంబంధించిన విషయమన్నారు. రాజగోపాల్‌రెడ్డికి సంబంధించిన విషయం గురించి మన పార్టీ అధిష్టానం అలోచించి నిర్ణయం తీసుకుంటుందని, మనం పార్టీ నిర్ణయాన్ని స్వాగతించాలని, అంతే కానీ వారి వ్యక్తిగత విషయాలని విమర్శించడం సరికాదని దుబ్బాక వెల్లడించారు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందిగా దుబ్బాక విజ్ఞప్తి చేశారు.